WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

27-1-2025



# ప్రగతి మైదానంలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకం ఎగురవేసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, మహా: ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.





# కాస్కో కేటీఆర్..!

- నువ్వు నీ పార్టీ కొట్టుకపోవడం ఖాయం
- మీరెన్ని కుట్రలు చేసిన సంక్షేమ పథకాలు ఆగవ్
- సంక్షేమ పథకాలకు 45 వేల కోట్ల భారం

ప్రధాన వార్త మెయిన్‌లో



# ప్రతి హామీ అమలు చేస్తాం

## పెండింగ్ రుణమాఫీ త్వరలో పూర్తి చేస్తాం

- 21 వేల కోట్లతో 25 లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి
- ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తాం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ క్రమ పద్ధతిలో అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ పథకాల లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడుతూ వారికి వచ్చే లబ్ది వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేలు సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు.

ముదిగొండ, మహా

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ఇక యుద్ధమే

- ఇంటి స్థలాల కోసం ఖమ్మంలో జర్నలిస్టుల అక్రందన
- గణతంత్ర దినోత్సవం రోజు అంబేద్కర్‌కు మొర
- ఇంటి స్థలాలను సాధించేంత వరకు దశల వారిగా ఆందోళన
- రాష్ట్ర టియుడబ్ల్యుజె (ఐజెయు)రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ
- భారీగా కదలివచ్చి అంబేద్కర్‌కు మొర పెట్టుకున్నఖమ్మం సెగ్మెంట్ జర్నలిస్టులు
- ఏకత్రాటిపైకి వచ్చిన ఖమ్మం జర్నలిస్టు సమాజం



# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం ఇక యుద్ధమే

**ఖమ్మం, జనవరి 26, మహా:** ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం గణతంత్ర దినోత్సవం రోజు జర్నలిస్టుల లోకం కదలివచ్చింది.దశాబ్దాల కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జివో ను అమలు చేయాలని కోరుతూ ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కదిలివచ్చిన జర్నలిస్టులు ముక్తకంఠంతో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్నారు.ఖమ్మం నగరంలో జెడ్పి సెంటర్ లోని సంఘ సంస్కర్త,దేశ ప్రజలకు స్వేచ్ఛ వాక్ స్వతంత్రాన్ని ఇచ్చిన స్ఫూర్తి దాత మహానీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఇళ్ళ స్థలాలు రాకుండా అడ్డుపడుతున్న అద్రశ్యశక్తిపై జర్నలిస్టులంతా అక్రందన వ్యక్తం చేశారు. దేశానికి రాజ్యంగం అధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోని 76 వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్బంగా ఆదివారం జర్నలిస్టులంతా తమ న్యాయమైన హక్కు ను కల్పించాలని అంబేద్కరుడిని వేడుకున్నారు .గడిచిన దశబ్ధకాలంలో జర్నలిస్టుల నోటికాడికి వచ్చిన ముద్దను లాక్కుంటున్నారని,మళ్ళీ ఈసారికూడా అదే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఖమ్మం జిల్లాలోనే జర్నలిస్టుల హౌజింగ్ సోసైటికి ప్రభుత్వం 23.3 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని,మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనే అనుమతి పత్రాన్ని కూడా జారీ చేసిన తరువాత ఈ పక్రియను అర్ధాంతరంగా నిలిపివేయడం జర్నలిస్టుల ఇరవై ఏళ్ళ ఆశలపై నీళు ళ్ళ చల్లినట్లయ్యిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు ఒక త్రాటిపైకి వచ్చి, ఇళ్ళ స్థలాల సోసైటీని ప్రక్షాళన చేసుకొని ఐక్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇంటి పట్టాలు చేతికి వచ్చే సమయంలో రాష్టాన్ని సాకుగా చూపి మా కడుపుకోట్టడం తగదన్నారు.ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర క్యాబినేట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్నారని మా ఆవేదనను ,అక్రందనను అర్థం చేసుకొని ఖమ్మం జిల్లా నుంచే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టాలని వారు విన్నవించుకున్నారు.జర్నలిస్టులకు,తెలంగాణ ఉద్యమ కారులకు ఇళ్ళ స్థలాను అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో చేర్చారని ఈ సందర్బంగా వారు గుర్తు చేశారు.

స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వం క్యాబినెట్ తీర్మాణం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పక్షాన ఇళ్లస్థలాలు ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న తీరు బాధాకరమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని,ముగ్గురు మంత్రులు ఉన్నా ఖమ్మంలో మాత్రం జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇళ్ల స్థలాలు సొసైటీకి భూమి కేటాయిస్తామని కలెక్టర్ మెమో తయారు చేసి సోసైటికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నతరుణంలో అర్ధాంతరంగా ఆపివేసి రాష్ట్రాన్ని సాకుగా చూపించి ఖమ్మం జర్నలిస్టులకు నష్టం నష్టం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే తమ గోడును రిపబ్లిక్ డే రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినితపత్రవిచ్చి తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రజాప్రతినిధులకు అధికారులకు కనువిప్పు కలిగించేలా చూడాలని వేడుకున్నామన్నారు. తమ సమస్య పరిష్కారం కాకపోతే దశల వారిగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు నాయకులు మాటేటి వేణుగోపాల్,మైస పాపారావు ,మైనోద్దిన్, మామిడాల భూపాల్ రావు, తాళ్ళూరి మురళీ క్రష్ణ, సాక్షిమహేందర్, టివి9నారాయణ,జనతా శివ, జనార్ధన చారి,నామ పురుషోత్తం,కళ్యాణ్,పసుపులేటి సత్యనారాయణ,ఉషోదయం శ్రీనివాస్,వేణుగోపాల్ ,మేడి రమేశ్ టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా కార్యదర్శి చిత్రారవి, జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి రజీనికాంత్,రమేశ్ బాబు, రాంబాబు, జగదీశ్, జానీ, రాఘువ, చక్రి స్థంభాద్రి హౌజింగ్ సోసైటి కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,కోశాధికారి వై సాంబశివరావు టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రవి,టౌన్ రిపోర్టర్లు రాంబాబు హరీశ్,మోహన్,నాగేశ్వర్ రావు,తిరుపతి,సాయి డెస్క్ జర్నలిస్టుల నుంచి ప్రసాద్ రావు,నారాయణరావు, మహిళా జర్నలిస్టులు మధులత,ఈశ్వరీ రోజా,వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అలస్యం అప్పారావు, నాగరాజు తో పాటు ,సుధాకర్,విజయ్,వినయ్,రాజు,రఘునాధపాలేం,ఖమ్మం అర్బన్ మండలాల పాత్రికేయులు కూడాభారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంతోపాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.



## ఇళ్ల స్థలాల కోసం ఇక ఉద్యమమే: రాంనారాయణ

ఖమ్మం లో ఇళ్ళ స్థలాల కోసం దశలవారిగా ఆందోళనకు జర్నలిస్టులంతా సిద్దంగా ఉండాలని టియుడబ్ల్యుజె(ఐజెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పిలుపునిచ్చారు. జెడ్పి సెంటర్ వద్ద జరిగిన జర్నలిస్టుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిస్తూ ఈరోజు నుంచే ఉద్యమకార్యచరణ ప్రారంభం అయ్యిందని ఇది ఆరంభమేనని అవసరం అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి అక్కడే దిగ్బంధనం చేస్తామన్నారు.గత ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆశ చూపాయని ,గత ప్రభుత్వంలో ఏకంగా జీవో జారీ చేసి స్థలాన్ని కూడా కేటాయించిందని దానిని అమలు చేయడంలో మాత్రం ఎందకు జాప్యం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు.రాష్టంలో అనేక జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించారని,ఇటివలనే మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లోని జర్నలిస్టులకు కూడా ఇళ్ధ స్థలాలను ఇప్పించారని ,హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జర్నలిస్టులకుఇళ్ళ స్థలాలను ఇప్పించారని ఆయన గుర్తు చేశారు. రాష్టంలో ఎక్కడ లేనివిధంగా ఖమ్మం జర్నలిస్టుల హౌజింగ్ సోసైటికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని ఇతర జిల్లాలో ఎక్కడ స్థలాన్ని కేటాయించిన దాఖలాలు లేవన్నారు. స్థల కేటాయింపు తోపాటు ప్రభుత్వ అమోదం ఉన్నందున తక్షణమే ఇళ్ధ స్థలాలను పంపిణి చేసేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చోరవ తీసుకొని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కేవిధంగా క్రషి చేయాలని కోరారు. జర్నలిస్టులంతా ఒకే త్రాటిపైకి వచ్చారని ఇందులో ఏమాత్రం అనుమానం లేదన్నారు. జర్నలిస్టులో ఎవ్వరైనా ఈ పక్రియను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే మాత్రం వారికి భడిత పూజ తప్పదన్నారు.

## ప్రగతి మైదానంలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకం ఎగురవేసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం, మహా:** ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతి పై పలు శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ ఇంటి వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు అహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూడా ప్రశంసా పత్రాలు అందజేశారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పోలీసు కమిషనర్



**ఖమ్మం, జనవరి 26, మహా:** 76వ. భారత గణతంత్ర దినోత్సవం పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హెూంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ..మన ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేస్తూ....మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్తకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచిస్తూ..ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్జేసి లో ఘనంగా రిపబ్లిక్ డే



**ఖమ్మం సిటి, జనవరి 26, మహా:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఆర్జేసి కళాశాల లో వేడుక ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అతిథిగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరై జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరూమరింత కృషి చేయాలన్నారు.



## ముత్తగూడెంలో రాజ్యాంగ గౌరవ కార్యక్రమం

**ఖమ్మం రూరల్, జనవరి 26, మహా:** పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామంలో దళితవాడలో రాజ్యాంగ గౌరవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ నాయకత్వం వహించారు. భారత రాజ్యాంగంపై బీజేపీ ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలపై ఆచరణాత్మక విధానాన్ని సమర్థంగా వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో రాజ్యాంగాన్ని తూట్లు పొడిచిన విధానాలను గుర్తుచేస్తూ, అంబేద్కర్ పట్ల ఆ పార్టీ చూపిన నిర్లక్ష్యాన్ని, దళిత సమాజంపై జరిగిన అన్యాయాన్ని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న దళిత నాయకులు, గ్రామస్తులు, బీజేపీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ప్రశంసిస్తూ, రాజ్యాంగ నిబద్ధతపై తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతమైంది.

## ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు ఫిదా...!.



**ఖమ్మం సిటి, జనవరి 26, మహా:** ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు ఫిదా అయ్యారని.... 2025 జనవరి 26 రాష్ట్ర చరిత్రలో గుర్తుండిపోయే రోజు అని... ఈ రోజునే తెలంగాణ యావత్తు మెచ్చేలా ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభిస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి ఎగుర వేశారు. జాతీయ గీతాలపన అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా అనే నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రతి హామీ అమలు చేస్తాం



**ముదిగొండ, జనవరి -26:మహా:** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ క్రమ పద్ధతిలో అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

ఆదివారం మంత్రి, ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

గ్రామంలోని వివిధ పథకాల లబ్ధిదారులతో మంత్రి నేరుగా మాట్లాడుతూ వారికి వచ్చే లబ్ది వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేలు సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 13 నెలల నుంచి మాత్రమే ప్రజలు కొంతమేర సంతోషంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం రాగానే 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, యువత కోసం ప్రభుత్వం ఖాళీల భర్తీ, నైపుణ్యత అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు.

ఖానాపూర్ వంటి చిన్న గ్రామంలో నూతనంగా 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మంది రైతులకు రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రతి మనిషికి 6 కిలోలు ఉచితంగా సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ముదిగొండ మండల తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పూర్తి స్థాయిలో ఇల్లు నిర్మించాం

కిరాయి ఇండ్లలో ఉంటున్న పేదల ఇబ్బందులను తొలగించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉపయోగపడుతుందని, 4 దశలలో 5 లక్షల సహాయం వస్తుందని, ఈ డబ్బును సరిగ్గా వినియోగిస్తూ మంచి ఇండ్లు కట్టుకోవాలని, ఇంటి నిర్మాణంలో అవసరమైన సలహాలు, సూచనలు ప్రభుత్వ అధికారులు, ఇంజనీర్లు అందిస్తారని మంత్రి తెలిపారు. గతంలో వైయస్సార్ హాయంలో పూర్తి స్థాయిలో పేదలకు ఇల్లు నిర్మించామని, నేడు అదే తీరులో గ్రామాలలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు.

### పెండింగ్ రుణమాఫీ త్వరలో చేస్తాం

రైతు భరోసా నిధులు అందిస్తున్నామని, రేపటి నుంచి నిధులు బ్యాంకులు పడ్తాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 15000 పెట్టుబడి సహాయం అందిస్తామని అన్నారు. పెండింగ్ రుణమాఫీ సైతం త్వరలో పూర్తి చేస్తామని అన్నారు.

## ఘనంగా 76వ రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు

**ముదిగొండ జనవరి 26(మహా న్యూస్ ):** భారత గణతంత్ర 76వ దినోత్సవ వేడుకలు శనివారం ముదిగొండలో వివిధ శాఖల కార్యాలయలతోపాటు,పాఠశాలలు మండలంలోని 25 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత,పేదోడి తలరాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తాహశిల్దార్ కె సునీతఎలిజిబెత్, సీఐ ఓ మురళి,ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి, ఎంపీఓ వాల్మీకి కిషోర్,ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి ,వైద్యాధికారులు అంకం అరుణాదేవి, కందిబండ ధర్మేంద్ర,పి అశోక్, మన్యం రమేష్ బాబు,ఈజీఎస్ ఏపీఓ అడపాల రంగనాయకమ్మ,ఐకెపి ఎపిఎం వి కల్పన,ఎఓ వేణు యాదవ్, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
27-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# నాయి బ్రాహ్మణలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### భట్టి విక్రమార్కను శాలువతో సత్కరించి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం సిటి, జనవరి 26, మహా:** నాయి బ్రాహ్మణలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఖమ్మం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాసరావు లు కలసి ఉప ముఖ్యమంత్రిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఫిబ్రవరి మొదట వారంలో జరిగే ప్రమాణ స్వీకార మహెూత్సవానికి తప్పకుండా రావాలని ఆహ్వానించారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పార్టీల కతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర పాలక సంస్థలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం , జనవరి 26, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని మేయర్ పునుకులు నీరజ తో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిలాష అగస్త్య ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కార్పొరేషన్ ఉద్యోగులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వ తేదీ ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ, ప్రతి సంవత్సరం ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత లక్ష్య సాధనలో ఖమ్మం నగరాభివృద్ధి ఒక భాగంగా ఉండేలా అందరూ కృషి చేయాలని సూచించారు. నగర పాలక సంస్థలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఖమ్మం నగర పాలక సంస్థలో పని చేస్తున్న కార్మికులకు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన పథకాల పత్రాలు అందజేశారు. ఈ పథకాల ద్వారా వర్కర్లకు ప్రమాద బీమా వైద్య బీమా సౌకర్యాలు లభిస్తాయని వివరించారు.







కార్యక్రమంలో మేయర్, కమిషనర్, కార్పొరేషన్ ఉద్యోగులు, వర్కర్లు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# టిడిపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం సిటి, జనవరి 26, మహా:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరిష్ చంద్ర ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు కొండబాల కర్ణాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును ప్రతిఫలిస్తూ జరుపుకుంటామని తెలిపారు. 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా, 1950 జనవరి 26న స్వతంత్ర గణతంత్రంగా భారతదేశం ఆవిర్భవించేందుకు ఈ రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, మంద వెంకట నారాయణ, చావా రామారావు, మందపల్లి రజిని, కామా అనిత, చంద్ర రవికుమార్, పాలడుగు కృష్ణప్రసాద్, మీగడ రామారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, కందిబండ నరసింహారావు, కన్నేటి పృధ్వీ, అశ్విని కుమార్, నల్లమోతు సత్యనారాయణ, దొడ్డా కృష్ణారావు, ఉయ్యూరు లక్ష్మయ్య, బోడేపూడి రవి, మల్లెంపాటి లాహరిన్, అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో చికెన్, మటన్ దుకాణాలపై చర్య

**ఖమ్మం సిటీ , జనవరి 26,:మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని చికెన్, మటన్ చేపల దుకాణాలు జనవరి 26, రిపబ్లిక్ డే సందర్భంగా మూసివేయాలని మునిసిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కొంతమంది దుకాణదారులు నిర్లక్ష్యంగా తమ వ్యాపారం కొనసాగించారు. ఈ విషయాన్ని గమనించిన మునిసిపల్ అధికారులు, ఆయా దుకాణాలకు 31,000 రూపాయల జరిమానా విధించి, వాటిని మూసివేశారు. ఈ ప్రత్యేక చర్యలో సాలరీ సూపర్వైజర్ సాంబయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్లు రమేష్, మల్లయ్య, వెంకటేశ్వర్లు, భీమయ్య ముఖ్యంగా పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**ఖమ్మం సిటి, జనవరి 26, మహా:** టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ వద్ద ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, యూనియన్ నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు కొబ్బరికాయలు కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్ నారాయణ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడం విచారకరం అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఖమ్మంలో రెండు దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ వేడుకలలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, మహేందర్, భూపాల్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు తాళ్లూరి మురలీకృష్ణ, మొయినుద్దీన్, జనార్ధన చారి, ఏలూరు వేణుగోపాల్ రావు, పసుపులేటి సత్యనారాయణ, మేడి రమేష్, కళ్యాణ్, సబ్ ఎడిటర్ కొమ్మినేని ప్రసాదరావు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం.. అభివృద్ధి లక్ష్యంగా సేవలు



- ప్రతి రోజా సుమారు 69 వేల మహిళలకు అందుతున్న ఉచిత బస్సు ప్రయాణం
- 21 కోట్ల 31 లక్షల సబ్సిడితో 7 లక్షల 53 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా
- ప్రతి నెలా 10 కోట్ల ఖర్చుతో 2 లక్షల 57 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తికి చర్యలు
- 690 కోట్లతో మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్








**ఖమ్మం, జనవరి -26, మహా:** జిల్లా ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గత సెప్టెంబర్ నెల మొదటి వారంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భారీ వరదలు వచ్చాయని, ఆ క్లిష్టమైన పరిస్థితులలో వరద సహాయక చర్యలను సమర్ధవంతంగా, చిత్తశుద్ధితో నిర్వహించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పున:రుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు, సహకరించిన జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలాంటి మంచి జిల్లాలో కలెక్టర్ గా పని చేయడానికి అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల వల్ల జరిగిన నష్టం పునరావృతం కాకుండా మున్నేరు నదికి ఇరువైపులా 8.5 కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ ను దాదాపు 690 కోట్లు ఖర్చు చేసి నిర్మించడం జరుగుతున్నదని, పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక లక్షా 31 వేల 723 మంది రైతులకు 908 కోట్ల 76 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసినట్లు, 42 వేల 461 మంది రైతుల నుంచి 24 లక్షల 41 వేల క్వింటాళ్లకు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 122 కోట్ల 5 లక్షల రూపాయలు బోనస్ అందించడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం క్రింద జిల్లాలో ప్రతి రోజు సుమారు 69 వేలకు పైగా మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 21 కోట్ల 31 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 7 లక్షల 53 వేల 723 సిలిండర్లను 500 రూపాయ లకే సరఫరా చేసినట్లు తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ప్రతి నెలా దాదాపు 10 కోట్ల సబ్సిడినీ ప్రభుత్వం భరించి 2 లక్షల 57 వేల 995 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్యశ్రీ క్రింద 22 వేల 856 మందికి 51 కోట్ల 25 లక్షల 24 వేల 645 రూపాయల మేరకు వైద్య సేవలు అందించామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని , సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు ( ప్యాకేజీ 9 %డ% 10) వేగంగా జరుగుతున్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపిపు నరేష్ కుమార్, ప్రసాద్ రావు, ట్రైనీ ఎస్పీ , డి.ఆర్.ఓ. ఎం. రాజేశ్వరి, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంచు కొండ ఎత్తిపోతల పథకం ఉగాదికి పూర్తి

**రఘునాథపాలెం మండలంలో 66 కోట్లతో చేపట్టిన మంచు కొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు ఉగాది నాటికి పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 20 స్త్రీ టీ స్టాల్స్, 4 మిల్క్ పార్లర్, 56 పాడి పశువుల యూనిట్ లు, 1260 బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, 9177 మైక్రో ఎంటర్ ప్రైజెస్, ఒక అమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేశామని, మధిర లో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 592 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేశామని, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రారంభించామని, జిల్లాలోని 34 పాఠశాలల్లో వుయి కెన్ లెర్న్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందిస్తున్నామని, 51 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటు చేసామని, మరో 50 పాఠశాలల్లో ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, డీఎస్సీ విజయ వంతంగా నిర్వహించి జిల్లాలో 520 టీచర్లను నూతనంగా నియమించడం జరిగిందని, కూసుమంచి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసుకున్నా మని, మధిర జూనియర్ కళాశాలలో 4 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం, సిరిపురం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి 5 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా గణనీయంగా 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో పాటు కామన్ డైట్ మెనూ ప్రారంభించామని అన్నారు.**




# జీళ్ళచెరువు హైస్కూల్‌లో విద్యార్థులకు ప్లేట్లు వితరణ



**కూసుమంచి, జనవరి 26,మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య ప్లేట్లు, బహుమతులను వితరణ చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ జెండా అవిష్కరణ చేశారు. విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. పిరమిడ్స్ వేసి అకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడాపోటీలలో విజేతలకు పెండ్ర అంజయ్య బహుమతులను, ప్లేట్లను వితరణ చేయగా ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్థులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పెండ్ర అంజయ్య మాట్లాడుతూ కులమతాలకు, పేద, ధనవంతులకు చదువు అడ్డురాదని, ప్రతి ఒక్కరు చిన్న వయస్సులోనే ఇష్టపడి చదువుకోవాలని కోరారు. పాఠశాల పురోభివృద్ధి తమ వంతు సహాయం అందిస్తామని హామినిచ్చారు. 10క్లాస్ విద్యార్థుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.3016 అందిస్తానని, మండల ఫస్ట్ వస్తే రూ.5016 ఇస్తానని హామినిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్ఎం కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమరవీరుల ప్రాణత్యాగ ఫలితంగా స్వాతంత్ర్య సిద్ధించిందిన్నారు. హైస్కూల్ లో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేయాలని పేద ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ సర్పంచ్ కొండా సత్యం,సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామ పెద్దలు అంబాల నర్సయ్య, అంబాల లింగయ్య, రాంగోపాల్, కత్తి ఉపేందర్, రమేష్, ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.





# ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

**ఖమ్మం, జనవరి- 26: మహా:** ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత దేశం రాజ్యాంగాన్ని రచించుకొని 26 జనవరి 1950 అమలులోకి తెచ్చుకొని ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా రూపుదిద్దుకుందని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు అందరు కలిసికట్టుగా పని చేయాలని, ఇటీవల సెప్టెంబర్ నెలలో కురిసిన అతి భారీ వర్షాల వల్ల వచ్చిన మున్నేరు వరదల్లో అధికారులు అద్భుతంగా పని చేసి సాధారణ పరిస్థితికి తీసుకొని రావడంలో సఫలీకృతమయ్యారని, వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్క అధికారికి, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన నాలుగు కొత్త పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీతో పాటు రెండు లక్షల రైతుల రుణమాఫీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలు, మహాలక్ష్మి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా , గృహ జ్యోతి ఇటువంటి పథకాలు అర్హులందరికీ చేరాలని, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా దోహదపడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుడు మందా క్రిష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

**బోనకల్,జనవరి 26,మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ,పద్మభూషణ్,పద్మ విభూషన్ పురస్కారాల్లో గత 40 సంవత్సరాల నుంచి తెలుగు రాష్ట్రాలలో సామాజిక ఉద్యమాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందా క్రిష్ణ మాదిగకి జనవరి 26న పద్మశ్రీ ప్రకటించటం పట్ల మండల దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులు డేగల వేలాది,యంగల గౌతం,మందా సత్యనందంలు హర్షం వ్యక్తం చేస్తు మందా కృష్ణమాదిగకు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుభాకాంక్షలు తెలిపారు.నాలుగు దశాబ్దాలుగా దళిత ఉద్యమాల్లో ముందుండి పోరాడుతు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏ పదవి ఆశించకుండా దళిత ఉద్యమాల్లో భాగస్వాములయ్యారనీ అన్నారు రిజర్వేషన్లలో మాదిగలకు సరైన వాటా అందాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలనే డిమాండ్‌తో 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్)ను స్థాపించారనీ, నాలుగు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం వందలాది కార్యక్రమాలు,పోరాటాలు చేస్తున్న కృష్ణ మాదిగ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ ప్రకటించడం గమనార్హం అని అన్నారు.ఎస్సీల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని ఇటీవలే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మంద కృష్ణ మాదిగ పోరాటం విజయానికి చేరువైందనీ వారు అన్నారు.భవిష్యత్తులో క్రిష్ణ మాదిగ మరిన్ని అవార్డులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు వారు తెలిపారు.



# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బోనకల్,జనవరి 26,మహా:** మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అధికారులు ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రూరావత్ రమాదేవి జండా ఎగరవేయగ,తాహాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ త్రివర్ణ పతాకం ఎగరవేశారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కడగండ్ల మధుబాబు,ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ స్రవంతి,విద్యుత్ కార్యాలయంలో ఏఈఈ నందిపాటి మనోహర్,ఇరిగేషన్ కార్యాలయంలో డిఈ తమ్మారపు వెంకటేశ్వర్లు,స్త్రీశక్తి భవన్ లో ఏపీఎం కట్టా సురేంద్ర బాబులు జండా ఎగురవేశారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం తహసీల్దార్ పున్నం చందర్,ఎస్సై మధు బాబు,ఎంపీడీవో



రమాదేవిలు మాట్లాడుతూ మండల ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీవిఎస్ శాస్త్రి,గిరిధావర్ లు,గూగులోత్ లక్ష్మణ్,సిఎచ్ రమాదేవి,ఏపీఓ బసవోజు కృష్ణకుమారి,పోలీస్ శాఖ సిబ్బంది,ఆయా పార్టీల ముఖ్య నాయకులు,స్వతంత్ర సమరయోధులు పాల్గొన్నారు.

## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో
# ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి, జనవరి 26: మహా:** సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే రాగమయి జాతీయ జెండా ఎగరవేసిన అనంతరం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దంపతులు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం భారతదేశ ప్రజల అభ్యున్నతికి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ అమలుకు చిహ్నంగా జరుపుకునే వేడుకలో దళిత మహిళ ఎమ్మెల్యేగా జాతీయ జెండాను ఎగరవేయడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు,గాదె చెన్నారావు, నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో సన్న బియ్యం

- రైతు సంక్షేమానికి 40 వేల కోట్లకు పైగా ఖర్చు
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం అందుబాటులోకి
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం, జనవరి 26:మహా:** ఉగాది పర్వదినం రోజు నుంచి పేదలందరికీ సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం మల్లెపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆర్థికంగా బలంగా ఉన్న వారికి కాకుండా పేద ప్రజలకు చేరాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తికి పథకం రాకుండా ఉండవద్దని, అదే సమయంలో అనర్హులకు చేరవద్దని, గ్రామ సభల ద్వారా పారదర్శకంగా అర్హుల ఎంపిక జరగాలని అన్నారు. మన జిల్లాలో కష్టపడి పని చేసే అధికారులు ఉన్నారని, ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసేందుకు అర్ధరాత్రి వరకు కలెక్టర్, పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో అధికారులు ప్రభుత్వ సిబ్బంది, పోలీసులు చిత్త శుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకు సక్రమంగా పని చేస్తున్నారని ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, ఆ పేరు నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రఖజానాలో నిధులు లేవని, ప్రభుత్వం అందించే నిధులను జాగ్రత్తగా వినియోగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. నెలకు 350 కోట్లు ఖర్చు చేస్తూ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయల సరఫరా చేస్తున్నామని, పేదల గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతుందని , పేదలకు అనారోగ్య సమస్య వస్తే ఆరోగ్యశ్రీ క్రింద 10 లక్షల వరకు కార్పొరేట్ సాయి వైద్యం అందుతుందని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పవిత్రమైన రోజు 4 పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో ముందస్తుగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు 7600 కోట్లు విడుదల చేశామని మంత్రి తెలిపారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ కింద ప్రభుత్వం 21 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద ఎకరానికి 12 వేల చొప్పున వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ గ్రామంలో 193 మంది రైతులకు ఎకరానికి 6 వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని అన్నారు.

## పథకాల అమలకు ప్రజా ప్రభుత్వం తొలి అడుగు



**బోనకల్,జనవరి 26,మహా:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా పథకాలు వంద శాతం అమలులో భాగంగా మోడల్ విలేజ్ గా ఎంపికైన గార్లపాడులో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ పండుగ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.మండల ప్రత్యేక అధికారి కధారి విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఎంపీడీవో రూరావత్ రమాదేవి,ఎంపిఓ వివి సుబ్రమణ్య శాస్త్రి,ఆర్ఐ గూగులోత్ లక్ష్మణ్,ఏపీవో కృష్ణకుమారి లు పాల్గొని లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందించారు.గ్రామంలో 22 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు,16 మందికి నూతన రేషన్ కార్డులు,27 మందికి ఆత్మీయ భరోసా,రైతు భరోసా 633 మందికి మంజూరైన పత్రాలను అధికారులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పథకాలు అందిస్తారు



**నేలకొండపల్లి, జనవరి 26 మహా:** అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కొంగర గ్రామంలో నాలుగు పథకాల కు సంబంధించిన లబ్దిదారులకు పట్టాలు అందించారు. రైతు భరోసా–216 మందికి, ఆత్మీయ భరోసా–18 మందికి, రేషన్కార్డులు–26 మందికి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు–28 మందికి ఆదివారం లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఈ పథకాలు అందజేత నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని అన్నారు. పదేళ్ల పాటు పాలన సాగించిన పాలకులు ఒక్క రేషన్కార్డు కూడ అందించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, వెనికె జానకిరామయ్య, నాయకులు కొడాలి గోవిందరావు, బాలాజీ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురష్కారం

**నేలకొండపల్లి, జనవరి 26 మహా:** మహిళా స్త్రీ సంక్షేమ శాఖ లో పలు వివాదాల కేసులను పరిష్కరించి, కౌన్సిలింగ్ ద్వారా అనేక కుటుంబాలను కలుపుతూ సేవలు అందించిన లీగల్ కౌన్సిలర్ శాఖమూరి శ్రీదేవి ఉత్తమ అవార్డు ను అందుకున్నారు. మండలం లోని గువ్వలగూడెం కు చెందిన శ్రీదేవి న్యాయవాదిగా అనేక సేవల చేశారు. జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎంతో మందికి న్యాయ సేవలు అందించారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ ద్వారా పలు కేసులను సత్వరమే పరిష్కారం కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ అవార్డు ను జిల్లా కలెక్టర్ ముజుమ్మిలాఖాన్ చేతుల మీదుగా అదివారం అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమె ను అభినందించారు. అదే విధంగా మండల వ్యవసాయాధికారి యం.రాధ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. కోనాయిగూడెం పాఠశాల కు చెందిన ఉపాధ్యాయుడు ముత్తినేని సురేష్ చేతన ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలను గుర్తించి అవార్డు ను అందుకున్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ లో అనంతనగర్ లో ఏఎల్యం గా పని చేస్తున్న పృధ్వీ. నాగేశ్వరరావు లు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశాంసపత్రం ను పొందారు.



## 'పద్మ' పూరస్కార గ్రహీతలకు మాజీ ఎంపీ నామ శుభాకాంక్షలు





**ఖమ్మం అర్బన్, జనవరి 26, మహా:** రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవలు అందించి దేశంలో పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు చలన చిత్ర రంగంలో తనదైన ముద్ర వేసిన సినీ నటుడు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మంది పేద వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి పద్మభూషణ్ , వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఏఐజి హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, డా. నాగేశ్వర్ రెడ్డికు పద్మ విభూషణ్ తో పాటుగా దళితాభ్యుదయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నేత, ప్రజా సేవలో నిత్యం ఉండే నాయకుడు, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు, మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం అలానే తెలుగు రాష్ట్రాల్లో పలువురుకి పద్మ అవార్డ్స్ గ్రహీతలకు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షులు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 26 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో, కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు. చెరువు మాధారంలో, రాజేశ్వరపురం సోసైటీ కార్యాలయం లో చైర్మన్ బాలాజీ, అడపాల రవీందర్ లు జెండాను ఎగురవేశారు. విద్యార్థులు జాతీయ నాయకులు వేషదారణలతో ఆలరింపచేశారు. మోటాపురం లో జరిగిన గణతంత్ర వేడుకల సందర్భంగా గ్రామానికి చెందిన పెద్దలు రావెళ్ల కృష్ణారావు, బెల్లం వాసు, బాగం మురళీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
27-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రజాభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, మహా:** స్థానిక ప్రజా భవన్ నందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాలుగు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు ఆదివారం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని, అడ్డంకులు తొలగిస్తూ అభివృద్ధి వైపు దూసుకుపోతుందని రాష్ట్రం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలతో ముందుకు వెళ్తుందన్నారు. జాతి సమైక్యత కోసం అందరం కృషి చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ సత్యసాయి శత జయంతి



**వైరా, జనవరి 26, మహా:** వైరా శాస్త్రి నగర్‌లోని శ్రీ సత్యసాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు భక్తి పారవశ్యంలో ముగిశాయి. మూడవ రోజు ఉత్సవాల సందర్భంగా దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని వేదపండితులు, సత్యసాయి సేవాభక్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవతామూర్తుల కళ్యాణాలు జరపడం శుభప్రదమని, దీని ద్వారా భక్తుల జీవితాల్లో శ్రేయస్సు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విశ్వశాంతిలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**సత్తుపల్లి, జనవరి 26: మహా:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పి కల్పించారు. భారత స్వాతంత్రం కొరకు తమ ధన,మాన, ప్రాణాలను అర్పించిన సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వారి సేవలను గుర్తు చేసుకున్నారు.భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు , భగత్ సింగ్ , రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి తదితర జాతీయ నాయకుల వేషధారణలు, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో విద్యార్థినికి ఘన సన్మానం




**అశ్వారావుపేట, జనవరి 26, మహా:** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రెస్ క్లబ్‌లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్థానిక క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాటాడుతూ గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ పౌరహక్కుల్ని గుర్తు చేసే పండుగగా నిలుస్తుందన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవించి దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.



**విద్యార్థినికి ఘన సన్మానం..**

జవహర్ విద్యాలయంలో ఆదివారం గణతంత్ర వేడుకల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో పలు పోటీల్లో విజేతగా నిలిచిన లక్కిరెడ్డి ఏస్విత సాయి రోహితశ్రీని పాఠశాల యాజమాన్యం సన్మానించింది. కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా బహుమతి అందుకున్న రోహిత శ్రీ పాఠశాలకు గౌరవాన్ని తీసుకురావడంతో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని యాజమాన్యం ఆమెకు శుభాకాంక్షలు తెలిపింది.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి : జిల్లా కలెక్టర్



**ఇల్లందు, మహా:** అర్హులందరూ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల అమలులో భాగంగా ఆదివారం ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్త సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ఉద్దేశంతో అయితే ప్రజా పాలన అందిస్తున్నారో, ఆ కోరిక నెరవేరాలని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని అన్నారు. ఏ ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశం తో పలుమార్లు లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీ కోసం, మీ సంక్షేమం కోసమే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పారదర్శకంగా ఎవ్వరి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు.

## విధేయత,కష్టపడిన వారికి సముచితస్థానం



**బోనకల్,జనవరి 26, మహా:** ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క పార్టీ కోసం పని చేసిన నాయకులకు పెద్దపీట వేశారు.మండలానికి నాలుగు డైరెక్టర్ పదవులు లభించాయి.మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన వట్టికుంట రామకృష్ణ,చిరునోముల గ్రామానికీ చెందిన అనుమోలు వెంకటేష్,రామాపురం గ్రామానికి చెందిన దొంతి నారాయణ, బ్రాహ్మణపల్లి గ్రామానికి వంగాల రామరావులను మార్కెట్ డైరెక్టర్ పదవులు వరించాయి.

## రేపల్లెవాడ గ్రామంలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం



**చింతకాని జనవరి 26 (మహా):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలకు ఈరోజు శ్రీకారం చుట్టింది ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా.అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేశారు. ఈ సందర్భంగా.. తాసిల్దార్ కూరపాటి అనంతరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలియజేశారు. ఆదివారం మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో నాలుగు గ్యారంటీ పథకాల పంపిణీ కార్యక్రమాలు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు లబ్ధి చేకూర్తాయని తెలియజేశారు.

మహా పత్రిక
ANN తెలుగు

# జీవితమంతా పోరాటాలే..

**మాదిగల అభ్యున్నతికై అలుపెరుగని ఉద్యమాలు..**

**ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా నడుంబిగించిన ఉద్యమ ధీవిటి**

**మాదిగ జాతిని ఏకతాటిపైకి తీసుకొచ్చిన మార్గదర్శి**

**ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం**

గత 30 ఏళ్లుగా ఉద్యమ పోరాటాలు చేస్తూ మాదిగలనంతా ఏకతాటి పైకి తెచ్చి ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు, మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు, మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగకు అరుదైన గౌరవం దక్కింది. శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ పురస్కారాలలో మందకృష్ణ మాదిగ పేరు ఉండడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మాదిగలు సంబరాలు చేసుకుంటున్నారు. ఎన్నో ఏళ్లకు మాదిగలకు దక్కిన అరుదైన గౌరవం కావడంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర వ్యాప్తంగా పాలాభిషేకాలు నిర్వహించారు.

భద్రాద్రి కొత్తగూడెం, మహా

## మందకృష్ణ మాదిగ ప్రస్థానం..

కృష్ణ మాదిగ 1965 లో వరంగల్ జిల్లాలోని శాయంపేట గ్రామంలో కొమరయ్య, కొమరమ్మ దంపతులకు జన్మించారు. ఆనాడు అంటరానితనం, కులవివక్ష కారణంగా ఆయన భవిష్యత్తులో నా జాతి జనులు ఇబ్బందులకు గురి అవుతారని ముందుగానే పసిగట్టి మాదిగ ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. మాదిగలపై జరిగిన పలు ఘటనలలో నాటి పీపుల్స్ వార్స్ దళం అండగా నిలవడంతో ఆకర్షియులైన మందకృష్ణ మాదిగ జనగామ జిల్లా ఆర్గనైజర్ గా కొంతకాలం పని చేశారు. అనంతరం అరెస్ట్ అయిన ఆయన సాయుధ విప్లవ పంతాను వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. అనంతరం సామాజిక కార్యకర్తగా వ్యవహరిస్తూ ఆనాడు కారంచేడు దళితులపై జరిగిన హత్యాకాండ కు వ్యతిరేకంగా దళిత మహాసభ ఏర్పాటు చేసి ఉద్యమించారు. 1994 జులై 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మాదిగ వాడల్లో పర్యటించి మాదిగలంతా ఏకతాటి పైకి తెచ్చి ఉద్యమాన్ని ఉరకలెత్తించారు.



## సామాజిక సేవలో ఆయన ఘనుడే

మందకృష్ణ మాదిగ జీవన ప్రస్థానం అనేక ఉద్యమాలతో ముడి వేసుకొని ఉంది. ఎస్సీ వర్గీకరణ పోరాటాలే కాకుండా ఎంతో మంది దివ్యాంగులకు, చిన్నారులకు శస్త్ర చికిత్సలు చేయించి సామాజిక సేవలో కూడా బాధ్యతగా వ్యవహరించారు. తనకున్న దానిలో పదిమందికి సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో పలువురు అనాథ విద్యార్థులకు ఆర్థిక సహాయాలు చేశారు. ప్రభుత్వాలు దివ్యాంగులను, వృద్ధులను నిర్లక్ష్యం చేస్తున్నాయని సామాజిక పరంగా, విద్యా పరంగానే కాక పలురూపాలలో వివక్షతకు గురి అవుతున్నారని గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించారు. దీంతో నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దివ్యాంగులకు, వృద్ధులకు పెన్షన్లు కేటాయిస్తున్నారంటే అది మందకృష్ణ ఘనతే అవుతుంది.